

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం

30 డిసెంబర్ 2025  పేజీలు : 08


## నెరవేరనున్న నెల్లూరు జిల్లావాసుల

# చిరకాల కోరిక



- భూసేకరణ నివేదికను ప్రభుత్వానికి అందజేసిన
- కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆమోదించిన కేబినెట్

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

నెల్లూరు జిల్లావాసుల చిరకాల కోరికైన దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో దగదర్తి విమానాశ్రయం భూసేకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను కలెక్టర్ హిమాన్షు శుక్ల రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. సోమవారం అమరావతి సచివాలయంలో కలెక్టర్, దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యాచరణ, భూసేకరణ పురోగతి నివేదికను ప్రభుత్వానికి అందజేయగా, సదరు నివేదికను క్యాబినెట్ ఆమోదించింది. దగదర్తి విమనాశ్రయం ఏర్పాటు దిశగా విశేషంగా కృషి చేస్తున్న మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డికి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుతో నెల్లూరు పారిశ్రామికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## అర్జీదారుడు సంతృప్తి చెందేలా..

# సమస్యలు పరిష్కరించండి

**జాయింట్ కలెక్టర్ మొగలి వెంకటేశ్వర్లు**



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రెడ్డి, డీపీఓ వసుమతి, డ్వామా పీడీ గంగా భవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగశేఖర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు, పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించ లేకపోతున్నారో -మిగతా 2లో

# చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

**జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల**



నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో -మిగతా 2లో

## ప్రజాభీష్టం మేరకే జిల్లాల

# పునర్విభజన

- ఎన్నికల హామీలను నిలబెట్టుకోవడంతోపాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన సీఎం చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు
- ప్రత్యేకంగా నెల్లూరు జిల్లా ప్రజలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారు
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



02 పేజీలో

ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో ప్రభుత్వం జిల్లాల్లో మార్పులు చేర్పులు చేసింది. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలిపారు.

## వైఎస్ జగన్ పాలనలోనే..

# సంక్షేమం, అభివృద్ధి


**రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి**



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగిందని, నేడు కూటమి ప్రభుత్వంలో చెప్పుకోవడానికి ఏమీ లేదని -మిగతా 2లో

# పేదల పాలిట పెన్నిధి మంత్రి నారాయణ





- 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు
- పేద ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలన్నది ఓ మంచి కార్యక్రమం
- నారాయణ హాస్పిటల్ ఆన్‌విల్స్ వాహనం ద్వారా నిరుపేదలకు ఉచితంగా వైద్యం
- అత్యాధునిక పరికరాలతో వైద్యం అందించిన నారాయణ హాస్పిటల్ వైద్యులు
- మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపిన డివిజన్ ప్రజలు

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** ప్రజల ఇంటి వద్దకే వైద్యం అందించాలన్న మంచి ఉద్దేశంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హాస్పిటల్ ఆన్ విల్స్ వాహనం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు, జిల్లా అధికారప్రతినిధి దర్శి హరికృష్ణ తెలిపారు. సోమవారం నెల్లూరు 44వ డివిజన్లోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా నారాయణ హాస్పిటల్స్ ఆన్ వీల్స్ వాహనం ద్వారా పేద ప్రజలకు ఇంటి వద్దే వైద్యం అందించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో ఉన్న పేదలకు మంత్రి నారాయణ అందించిన వరం నారాయణ హాస్పిటల్స్ ఆన్‌వీల్స్ అని తెలిపారు. పేద ప్రజలకు అన్ని రకాల వైద్య పరీక్షలు, అత్యాధునిక వైద్య పరికరాలు, అనుభవం ఉన్న వైద్యులతో చికిత్స అందిస్తున్నారని వివరించారు.



అవసరమైతే మెరుగైన వైద్యం కోసం నారాయణ ఆస్పత్రిలో ఉచిత వైద్య సేవలకు సిఫార్సు చేస్తున్నారని తెలియజేశారు.

కార్యక్రమంలో డివిజన్ నేతలు పిట్టి సత్యనారాయణ, పాతపాటి అశోక్, యానాదిరెడ్డి, దర్శి హరిక్రిష్ణ, జప్రుల్లా, యూసుఫ్, నిమ్మకాయల సతీష్, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభీష్టం మేరకే జిల్లాల పునర్విభజన



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలు కోరుకున్న విధంగానే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం జిల్లాల్లో మార్పులు చేర్పులు చేసింది. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడాన్ని స్వాగతిస్తున్నామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే సోమిరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ వినతులను మన్నించి సాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆ మండలాలను యథాతథంగా కొనసాగిస్తున్నారని, గూడూరు నియోజకవర్గంలో ప్రధాన భాగమైన మూడు మండలాలు నెల్లూరులో కలపడం సంతోషం అన్నారు. 2024 ఎన్నికల సందర్భంగా గూడూరు ప్రజలకు చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు ఇచ్చిన హామీని నెరవేర్చినట్టయిందన్నారు. కందుకూరు నియోజకవర్గ ప్రజలు కూడా మొదటి నుంచి ప్రకాశం జిల్లాలో ఉండాలనే కోరుకున్నారని, వారి కోరికను కూడా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ప్రజలు కోరుకున్నట్టుగా రైల్వే కోడూరు తిరుపతి జిల్లాలోకి, రాజంపేట కడప జిల్లాలోకి, రాయచోటిని మదనపల్లి-అన్నమయ్య జిల్లాలో కలిపారన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సౌకర్యాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడికి ప్రజానీకం రుణపడి ఉంటారన్నారు. కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలను నెల్లూరులో కొనసాగించడంతోపాటు గూడూరు పట్టణం, గూడూరు, చిల్లకూరు, కోట మండలాలను శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో కలిపిన సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించండి

*(మొదటి పేజీ తరువాయి)*

అర్జీదారులకు సవివరంగా వివ రించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూలైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామియానాలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణకు డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ పాలనలోనే సంక్షేమం, అభివృద్ధి

*(మొదటి పేజీ తరువాయి)*

మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన బ్రహ్మదేవి గ్రామానికి విచ్చేసి ఇటీవల మృతి చెందిన వార్డు సభ్యుడు కన్నయ్య కుటుంబ సభ్యులను, ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుంటున్న కృష్ణపట్నంలోని రెండు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధనరెడ్డి మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో దోపిడీ జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులపై దాడులు ఎక్కువైనట్లు తెలిపారు. కార్యకర్త జోలికొస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, జడ్పీటీసి వెంకటసుబ్బయ్య, పంటపాలెం సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు, సర్వేపల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పాముల శ్రీనివాసులు, పార్టీ నాయకులు దువ్వూరు కోదండరామిరెడ్డి, మస్తాన్, జమీల్, కట్టా సుబ్రహ్మణ్యం, నెల్లూరు శివప్రసాద్, సోషల్ మీడియా జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం

*(మొదటి పేజీ తరువాయి)*

ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 111 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ వెల్లడించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సిహెచ్ సౌజన్య, ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, పీసీఆర్ సీఐ భక్తవత్సల రెడ్డి, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్నిలా..

◉ కావలి రూరల్ పరిధికి చెందినటువంటి మహిళను, ఆన్లైన్ ట్రేడింగ్ చేస్తే అధిక లాభాలు వస్తాయని కావలికి చెందిన నవీన్ నమ్మించి ఏడు లక్షల రూపాయలు తీసుకొని, తీసుకున్న నగదు తిరిగి ఇవ్వకుండా అడిగితే బెదిరిస్తున్నాడని విచారించి న్యాయం చేయాలని కోరారు.

◉ కోవూరు పరిధికి చెందిన రైతుని, అదే ప్రాంతానికి చెందిన మల్లికార్జున రెడ్డి అనే ధాన్యం వ్యాపారి తన వద్ద 65 లక్షలు విలువ గల ధాన్యాన్ని కొనుగోలు చేసి నగదు ఇవ్వలేదని అంతేకాకుండా పలువురు రైతులు వద్ద సుమారు కోటి రూపాయలు పైగా ధాన్యం కొనుగోలు చేసి ఎటో వెళ్లిపోయారని ఆచూకీ కనుగొని విచారించి న్యాయం చేయాలని కోరారు.

◉ నవాబ్ పేట పరిధికి చెందిన మహిళ, తను వికలాంగురాలినని, తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని, తన ఇంటి ప్రక్కన ఉన్న కృష్ణవేణి అనే మహిళ తన కుటుంబ విషయాల్లో జోక్యం చేసుకొని ప్రతి చిన్న విషయానికి గొడవ పడుతూ, తనని తన భర్తని చంపుతానని బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలని కోరారు.

◉ సంగం పరిధికి చెందిన వృద్ధ దంపతులను, తన ఇద్దరు కుమారులు వారి బాగోగులు, జీవనోపాధి పట్టించుకోవడంలేదని, వైద్య ఖర్చులకు కూడా నగదు ఇవ్వడం లేదని, ఇబ్బంది పెడుతున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

◉ నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళ యొక్క కుమారుడు కనిపించడం లేదని, నెల్లూరు రూరల్ స్టేషన్ నందు కేసు కూడా నమోదు చేసి ఉన్నారని, త్వరితగతిన విచారించి ఆచూకీ కనుగొని అప్పగించాలని కోరారు.

◉ బుచ్చి పరిధికి చెందిన మహిళను, తన భర్త అత్తమామలు కొట్టి వేధిస్తున్నారని అదేవిధంగా జలదంకి పరిధికి చెందిన మహిళను, తన భర్త అత్తమామలు ఆడపడుచులు మానసికంగా వేధిస్తూ ఉన్నారని, తన వద్ద అనారోగ్యంతో ఉన్న ఇద్దరు పిల్లలు అందర్నీ ఇబ్బంది పెడుతున్నారని, కౌన్సిలింగ్ నిర్వహించి, కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు. సంగం పరిధికి చెందినటువంటి మహిళను తన భర్త మున్వర్ నుండి రక్షణ కల్పించాలని, గతంలో తనమీద హత్యాయత్నం కేసులో జైలుకెళ్ళి వచ్చాడని, ప్రస్తుతం తన ఇంటి చుట్టూ తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని, న్యాయం చేయాలని కోరారు.

# రచయితగా 250కవితలు చేసిన నాగేశ్వరమ్మ

● పటిమగల నాయకురాలు ● మొన్న కలంఛాంపియన్, నిన్న కలంభూషణ్, ● నేడు కలం విభూషణ్ ● తాజాగా సాహిత్యసుధామూర్తి ప్రధానం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయినిగా అత్యంత చిత్తశుద్ధితో బోధనలు గావిస్తూ ప్రభుత్వం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పార్లపల్లి నాగేశ్వరమ్మ కాట్వానాయకురాలుగా పోరాటపటిమతో గళం విప్పుతూ విశేషగుర్తింపు పొందుతుండగా రచయితగా రాణిస్తూ తన ప్రతిభతో అనేక పురస్కారాలు పొందడంతో పాటు ఆమె ప్రతిభా,నైపుణ్యాలతో అంతర్జాతీయస్థాయిలో కొంతకాలం క్రితం కలంఛాంపియన్‌గా ఎంపికై అరుదైన పురస్కారాన్ని , కలంభూషణ్ బిరుదుతో సత్కార పురస్కారం పొందగా వివిధ వర్గాల వారు అభినందనల పరంపర సాగిసున్ననేపద్యంలో నాలుగునెలల క్రితం ఆమె ఖమ్మంజిల్లా నేలకొండపల్లికి చెందిన రామదాసుసాహితీ కళాసంస్థ ద్వారా శతకవిభూషణ, కలంస్నేహంసంగీతసాహిత్యసామాజికసేవా సంస్థ ద్వారా కలంవిభూషణ అవార్డు కైవసం చేసుకున్నారు. తాజాగా హైదరాబాదులోని సాహితీకవికళాపపీఠం వేదికపై సాహిత్యసుధామూర్తి అవార్డును కైవసం చేసుకున్నారు. ఆమె కవితపట్ల అత్యంత సంతృప్తివ్యక్తం చేసిన సాహితీ కళాపీఠం అధ్యక్షులు భరద్వాజ్‌రేమణి, ప్రధానకార్యదర్శి సూర్యభాస్కరాచారిలు ఆమెను అవార్డుకు ఎంపికచేసి సాహితీసుధామూర్తి బిరుదుప్రధానం గావించారు. ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన రిటైర్డ్ టీచర్ పార్లపల్లి సుబ్బరాయుడు-రత్నమ్మల కుమార్తె కోలా శ్రీహరిరావు సతీమణి అయిన నాగేశ్వరమ్మ నెల్లూరులోని కార్పోరేషన్‌స్కూల్లో ఉపాధ్యాయినిగా పనిచేస్తుంది. ఆమె ఉపాధ్యాయవృత్తిలో కొనసాగుతూ తీరికవేళల్లో అనేకానేక రచనలు చేస్తూ పలు సంస్థల నుండి ప్రశంశాపురస్కారాలు అందుకుంటూ ఆకాశవాణి రేడియో ద్వారా కూడా ఆమె కవితలు జనాలకు విన్పించారు. అనేక పత్రికల్లో ఆమె ప్రావీణ్యతా రచనలను ప్రచురించారు. హైదరాబాదు కేంద్రంగా 'కలంస్నేహం' అనే ఒక సంగీత, సాహిత్య సామాజికసేవా సంస్థ అంతర్జాతీయస్థాయిలో అనునిత్యం సాహితీవేత్తలను, సంగీత కళాకారులను ప్రోత్సహిస్తుంటారు. ఈ కలంస్నేహం సంస్థకు అనుబంధంగా కథాస్నేహం, స్వరస్నేహం, చిత్రస్నేహం, నాట్యస్నేహంలను సంస్థ అధ్యక్షుడు, సంగీతదర్శకుడు శ్రీమాన్ గోపాల్‌ఆచార్య నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ అలంకారాలు, విపంచికలు, ప్రయాగ, మరోచరిత్ర, వేకువతార, శిశిరాలు తదితర అంశాలతో ప్రతి




ఉదయం కవితా అంశం ఇచ్చి కవిత్వం రాసిన వారికి సాయంత్రానికి సమూహంలో ఫలితాలు వెల్లడి చేస్తుంటారు. ఈ సమూహంలో పార్లపల్లి నాగేశ్వరమ్మ అనతి కాలంలోనే 50రచనలు చేసి అద్వితీయప్రతిభ కనబరిచారు. దాంతో ఆమెను కలంఛాంపియన్‌గా ఎంపిక చేసి బిరుదుప్రదానం చేసిన శ్రీమాన్ గోపాలాచార్య ఆన్‌లైన్‌లో ప్రశంశా పత్రం అందజేయగా తాజాగా ఆమె 100కవితలు రచించి కలంభూషణ్ పురస్కారం పొందారు. ఆమె పలుదపాలు ఈసంస్థ ద్వారా బెస్ట్‌వన్ ఆఫ్‌దివీక్‌గా ఎంపికచేసి పురస్కారాలు అందజేస్తుండేవారు. కలం ఛాంపియన్, కలంభూషణ్ బిరుదులు పొందిన నాగేశ్వరమ్మ ఖమ్మం జిల్లా నేతకొండపల్లికి చెందిన రామదాసుసాహితీకళాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దూత రామకోటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు దూత రామలక్ష్మిలు నాగేశ్వరమ్మకు శతకవిభూషణ అవార్డు బహూకరించగా కలంస్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీమాన్ గోపాలాచార్య కలంవిభూషణ అవార్డును బహూకరించారు. సాహిత్యాభిలాషతో తాను రచనలు చేస్తుండగా తనను ప్రోత్సహి స్తున్న సంస్థ ప్రతినిధులు తాను మరింతగా రచనలు చేసేందుకు సమా యత్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనకు కలంవిభూషణ్ బిరుదు రావడం అత్యంత సంతోషదాయకంగా ఉందని నాగేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ బిరుదుపొందిన, ఏపికాట్యా జిల్లా ఉపాధ్యక్షురాలుగా కూడా అత్యంత చురుగ్గా ఉంటున్న నాగేశ్వరమ్మకు ఈ బిరుదులు రావడం పట్ల ఆమె సోదరులైన ఉపాధ్యాయులు పార్లపల్లి హజరత్తయ్య(రిటైర్డ్), పార్లపల్లి నాగరాజారావు, పార్లపల్లి సుధాకర్‌రావు, కాట్వా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం సుబ్బారావు, ఏపిడియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షుడు, శ్రీరామానాట్య మండలి అధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్‌కమిటీ చైర్మెన్ సోమా వెంకటసుబ్బయ్య, పలువురు సహచర ఉపాధ్యాయులు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, కాట్వా ప్రతినిధులు బంధుమిత్రలు, అభిమానులు అభినందనలతో ప్రశంశలఝల్లులు కురిపించారు. ఆమె ప్రజ్ఞ, విధులపట్ల చిత్తశుద్ధి, నాయకత్వపటిమ, భర్త, కుటుంబ సభ్యులు, బంధుమిత్రల ప్రోత్సాహంతో మరింతగా భవిష్యత్తులో ప్రోత్సాహకాలు, పురస్కారాలు, బిరుదులు పొందాలని వారంతా ఆకాంక్షించారు.

# జిల్లా యువమోర్చా అధ్యక్షుడుగా చింతలపల్లి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బిజెపి యువమోర్చా అధ్యక్షుడుగా ఆత్మకూరుకు చెందిన చింతలపల్లి భరత్‌రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎస్.వంశీధర్‌రెడ్డి నియామక ఉత్తర్వులందించారు. యువకుడు, పార్టీలో అత్యంత చురుగ్గా ఉంటూ పార్టీ కార్యకలాపాలను అత్యంత చురుగ్గా, అంకితభావంతో నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తున్న భరత్‌రెడ్డిని పార్టీ జిల్లా అధిష్టానం గుర్తించి యువమోర్చా జిల్లా అధ్యక్షుడుగా నయమించారు. ఆయనను పలువురు బిజెపి నాయకులు అభినందించి ఆత్మకూరుకు దక్కిన అరుదైన గౌరవంగా, భరత్‌రెడ్డికి గుర్తింపుగా సముచిత స్థానం లభించిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో విశ్వాసంతో యువమోర్చా జిల్లా అధ్యక్షుడుగా నియమించిన జిల్లా బిజెపి అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డికి, తనకు ఈపదవి లభించేలా



సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలన్నారు. తనవంతుగా యువతను ఉత్సాహపరిచి యువమోర్చాను బలోపేతం చేస్తానని, అందుకుగా జిల్లా వ్యాప్తంగా కూడా పర్యటిస్తానని, నూతన కార్యవవర్గాలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ యువత కోసం చేస్తున్న అనేక రకాలైన కార్యక్రమాలు, అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలు, కల్పిస్తున్న ప్రయోజనాలను గ్రామీణస్థాయికి తీసుకెళ్ళేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని భరత్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో యువతనందరినీ సంఘటితం చేసి మేడ్ ఇన్ ఇండియా, మేకింగ్ ఇండియా, స్కిల్ ఇండియా తదితర కార్యక్రమాల్లో మరింత భాగస్వామ్యం చేయడానికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. తాను చేట్టనున్న జిల్లా అధ్యక్షపదవికి వన్నె తెచ్చేలా, అందరూ మెచ్చుకునేలా చిత్తశుద్ధిగా వ్యవహరిస్తానని భరత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఐసిడిఎస్ బలోపేతం.. అంగన్‌వాడీల సౌకర్యం ప్రభుత్వ లక్ష్యం

**ఆత్మకూరు,దమేజర్‌న్యూస్ :** ఐసిడిఎస్ బలోపేతం, అంగన్‌వాడీ కార్యకర్తల సౌకర్యం తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆత్మకూరు మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పి.సునీలత ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జి మొబైల్‌ఫోన్‌లను కేతా వేణుగోపాల్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఐసిడిఎస్‌ను బలో పేతంచేసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు తగినంతగా పౌష్టికాహారం అందించాలని, 4జి ఫోన్‌లతో ఇబ్బంది పడుతున్న అంగన్‌వాడీ కార్యకర్త లకు 5జి మొబైల్‌ఫోన్‌లను సమకూర్చాలన్న లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబ రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ




కార్యకర్తలకు ప్రభుత్వం సమకూర్చిన మొబైల్ ఫోన్‌లను అందజేస్తున్నామని, ఈ ఫోన్‌ల ద్వారా సునాయాసంగా ఫోన్‌లలో వివరాలు నమోదు చేసుకోగలరని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరు మండలంలో 92, ఏఎస్‌పేటలో 54, సంగంలో 52, చేజర్లమండలంలో 59మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్‌లను పంపిణీ చేశామని ఆయన పేర్కొన్నారు. ఫోన్‌లలో యాప్‌లో వివరాలు నమోదుచేయడంద్వారా పారదర్శకత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీకేంద్రాల్లో వంటగ్యాస్ సిలిండర్లు, ఇతర మౌళికవసతులు కల్పించామని కేతా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిడిపివో సునీలత ప్రసంగించగా సైపర్‌వైజర్లు జి.కస్తూరి, డి.శ్రీదేవి, పద్మ, కె.మహలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విభజనకు గురైన మండలాలను

## ఉద్యమాలతో దక్కించుకున్న ప్రజలకు ధన్యవాదాలు

● పోరాడిన వారు నెల్లూరు జిల్లా చరిత్రలో మిగిలిపోతారు

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** జిల్లా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు ప్రజాపక్షాన నిలిచినందుకు బీజేపీ నేత మిడతల రమేష్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. విభజన వలన జరిగే నష్టాలను వివరిస్తూ ప్రీ గెజిట్ నోటిఫికేషన్‌పై బీజేపీ నేతలు మొట్టమొదటి అభ్యంతర పత్రాన్ని నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు, తిరుపతి జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు పేర్నాటి రంగారెడ్డి నెల్లూరు జిల్లాలో గూడూరు ఉండాల్సిన ఆవశ్యకతను ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం అసంబద్ధ నిర్ణయంను ప్రజలకు వివరించడంలో బీజేపీ కార్యకర్తలు సఫలీకృతులయ్యారు. కలువాయి రాపూర్ సైదాపురం గూడూర్‌లలో జేఏసీగా ఏర్పడి నిరవధిక ఆందోళనలతో ప్రభుత్వం స్పందించేలా దీక్షలు చేశారు. ఆందోళనలు దీక్షలు చేసిన ప్రతి ఒక్కరి కష్టం వృధా పోలేదు. కండలేరు జలాశయాన్ని నిలుపుకోవడం కోసం జేఏసీ చేసిన ఉద్యమం నెల్లూరు చరిత్రలో గుర్తుండిపోతుందని రమేష్ ఉద్యమకారులను ఒక ప్రకటనలో అభినందించారు.



## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండలంలోని గండిపాళెం గ్రామంలో గల కోదండరామస్వామి ఆలయంలో మంగళవారం హిందూ సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా శుద్ధ చైతన్యానందగిరిస్వామిజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుంటుపల్లి మాలకొండయ్యచౌదరి, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సహ కార్యవాహ్ బాలమురళి, ఆలయ అర్చకులు వడల చంద్రశేఖరశర్మ పాల్గొంటారన్నారు. కావున హిందువులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## పోటీల్లో జలదంకి విద్యార్థుల ప్రభంజనం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి 'స్పెల్ బీ' పోటీలలో జలదంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఈ పోటీలను డిసెంబర్ 29న నెల్లూరు దర్గామిట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు)లో నిర్వహించారు. ఈ పోటీలలో జలదంకి జెడ్పి స్కూల్ విద్యార్థిని ఉప్పు శ్రీజ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకుని తన మేధస్సును చాటుకుంది. ఈ విజయంతో శ్రీజ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. అదేవిధంగా, ఇదే పాఠశాలకు చెందిన ముక్కిరి శివకుమార్ తన ప్రతిభతో తృతీయ బహుమతి సాధించి పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుందరయ్య యాదవ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆంగ్ల భాషా పోటీలలో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందిస్తూ, రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా శ్రీజ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

**MUNICIPAL CORPORATION :: NELLORE**

**TENDER NOTICE**

**ROC. No. 315/NMC/DB/NCAP FUNDS/2025-26 Dt: 29.12.2025**

Nellore Municipal Corporation hereby invites tenders for Establishment of " Development of Works Roads and Greenery" Urbar & Rural Constituency (NCAP FUNDS)

No. of Works - 20 : Amounts of Rs. 1299.22 Lakhs

Bid submission Closing Date & Time: 06.01.2026 at 3.00 PM

Bid submission Closing Date & Time : 12.01.2026 at 3.00 PM

Further details can be seen at e-procurement market place in www.apeprocurement.gov.in office inviting bids Commissioner, Municipal Corporation of Nellore, A.P. Contact No. +91 91770 55089, 98499 06608 & 88975 07428.

**Commissioner**
Municipal Corporation :: Nellore

# పత్తా లేకుండా పోయిన వైసీపీ..

● నిరాధార ఆరోపణలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలి
● ఇరిగేషన్ అధికారులకు టీడీపీ విజ్ఞప్తి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి ఇరిగేషన్ పనుల్లో అవినీతి జరుగుతోందంటూ ఆరోపణలు చేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయన అనుచరులు రుజువు చేయాలని తాము విసిరిన సవాల్‌కు పత్తా లేకుండా పోయారని పొదలకూరు మండల టిడిపి అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు ఎద్దేవా చేశారు. పొదలకూరు ఇరిగేషన్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. వైసీపీ నాయకులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపణల్లో నిజం ఉంటే నిర్దిష్టమైన ఆధారాలతో సోమవారం ఉదయం 11గంటలకు ఇరిగేషన్ కార్యాలయానికి రావాలని సవాల్ విసిరామన్నారు. తాము మధ్యాహ్నం 12 గంటల వరకు వారు వస్తారని మీడియా సమక్షంలో వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు ఎదురు చూశామన్నారు. బట్ట కాల్చి మీద వేయడం కాదని ఏదైనా మాట్లాడేటప్పుడు ఆధారాలతో మాట్లాడాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ప్పటి నుంచి ఇంతవరకు తాము కానీ మా నాయకుడు సోమిరెడ్డి కానీ పనులు చేయకుండా బిల్లులు చేసుకోలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ నాయకులు కానీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి గాని పనులు చేయకుండా ఎలాంటి బిల్లు చేసుకోలేదని ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. అందుకు సిద్ధమైతే మీరు కానీ మీ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి గాని ముక్కోటి పర్వదినం సందర్భం గా మంగళవారం ఉదయం 11గంటలకు పొదల కూరులోనికి శివాలయానికి వచ్చి ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. మీ వాదనలో బలం ఉంటే మీకు దమ్ము ధైర్యం ఉంటే శివాలయానికి వచ్చి ప్రమాణం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సీలింగ్ భూముల అభివృద్ధి కోసం 2012లో ఓ ట్రాక్టర్, విత్తనపు గొర్రు, రోటోవేటర్ సొసైటీకి అందజేస్తే అప్పటి పీఏసీఎస్ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్ రెడ్డి వాటిని తన సొంత అవసరాలకు వాడుకోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. టిడిపిలో ఎప్పుడు దోపిడీ జరగదని అది వైసీపీ నాయకులకే సొంతమని తెలిపారు.

**నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

రాత్రి, పగలు నిద్రాహారాలు మాని సాగునీటి సరఫరా కోసం పనిచేసిన లస్కర్ల జీతాలను నీటి సంఘాల ఖాతాల్లో జమ చేసుకొని టీడీపీ నాయకులు కాజేశారంటూ నిరాధారమైన ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పొదలకూరు ఇరిగేషన్ డిఈకి టీడీపీ నాయకులు విజ్ఞప్తి చేశారు. అందుకు డిఈ సమాధానం ఇస్తూ 2023లో అప్పటి ప్రభుత్వంలో పనిచేసిన లస్కర్లకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జీతాలను చెల్లించడం జరిగిందన్నారు. మహమ్మదాపురం నీటి సంఘం అధ్యక్షుడు అడపాల సుధాకర్‌రెడ్డి ఖాతాలో జమ చేసి తద్వారా లస్కర్లకు చెక్కుల రూపంలో ఆ మొత్తాన్ని అందజేశామన్నారు. ఇందులో ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. ప్రభుత్వం పైన, సాగు నీటి సంఘాల పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ వెంపులూరు అరుణ, ఏఎంసీ డైరెక్టర్ అక్కెం సుధాకర్ రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షుడు యత్తపు వెంకట రెడ్డి, టిడిపి నాయకులు అడపాల సుధాకర్‌రెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి,వెంపులూరు రామకృష్ణ గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీ కొని స్కూలు విద్యార్థి మృతి


● శోకసంద్రంలో కుటుంబ సభ్యులు





**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం కేంద్రంలో సోమవారం ఉదయం రాపూర్ రోడ్డు ఎస్టీ కాలనీ నందు విషాదం అలుముకుంది. ఐదు సంవత్సరాల పాఠశాల విద్యార్థి దక్షిష్‌ను టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు దక్షిష్ విద్యార్థి లక్ష్మీ విద్యానికేతన్ స్కూల్లో యూకేజీ చదువుతున్నాడు. అయితే సోమవారం స్కూల్ వ్యాను కోసం ఎదురు చూస్తుండగా రాపూరు వైపు నుండి పిఎల్ రావు క్రషర్‌కి సంబంధించిన 12 టైర్ల టిప్పర్ కంకర్ లోడుతో గూడూరు వెళుతుండగా సైదాపురంలో రాపూర్ రోడ్డు ఎస్టీ కాలనీ దగ్గర దక్షిష్ విద్యార్థి రోడ్డు పక్కన నిలబడి ఉండగా అతివేగంగా వస్తున్న టిప్పర్ దక్షిష్ ను ఢీకొట్టడంతో ఆ విద్యార్థి టిప్పర్ కింద పడి ఎనక టైరు ఎక్కడంతో ప్రాణాపయా పరిస్థితుల్లో ఉన్నటువంటి విద్యార్థిని స్థానికులు గమనించి హటాహుటీనా గూడూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు. హాస్పిటల్‌కి చేరుకున్న కొన్ని క్షణాల్లోనే ఆ విద్యార్థి మృతి చెందినట్లు మృతుడి బాధితులు తెలిపారు. అయితే టిప్పర్‌తో ఢీ కొట్టిన డ్రైవర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో తనక తానుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పోలీసులకి సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌లో లొంగి పోవడంతో ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

# ఇన్‌చార్జ్ ఎంపీపీగా పదవీబాధ్యతలు స్వీకరించిన ఆనంగి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల పరిషత్ నూతన ఇన్చార్జి అధ్యక్షులుగా ఆనంగి రమణయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు. వింజమూరు ఎంపీపీ ఇనగలూరి మోహన్‌రెడ్డిని తొలగిస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాల మేరకు జిల్లా పరిపాలన అధికారి ఆనంగి రమణయ్యను ఇన్‌చార్జ్ మండల అధ్యక్షుడిగా నియమించారు. అందులో భాగంగా సోమవారం ఎంపీటీసీలతో, ఆత్మీయులతో, పలువురు రాజకీయ నేతలతో కలిసి ఇన్‌చార్జ్ ఎంపీపీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహాయ సహకారాలతో సభ్యుల ఆమోదంతో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆయనను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీలు హైమావతి, కాటం ప్రసన్న, బసిరెడ్డి సుమలత, సాదం మౌనిక, ఉంటా రత్తమ్మ, యాకసరి భవాని, పల్లా పురుషోత్తం, గవ్వల మల్లికార్జున, టిడిపి మండల కరీంనగర్ గూడా నర్సారెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మంచాల శ్రీనివాస్ నాయుడు, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి నాయుడు, శ్రీనివాస నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షను విరమింపజేసిన ఎమ్మెల్యే రామకృష్ణ



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండల ప్రజల అకాంక్షను మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నెరవేర్చాడని కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు, సేవ్ కలువాయి నినాదంతో గత 21 రోజుల నుండి రిలే నిరాహారా దీక్షలను జేఏసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి, ఈ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్ష చేస్తున్న జేఏసీ సభ్యులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా జిల్లాల విభజన చేసిందన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు పనిచేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమన్నారు. ప్రజల అభ్యంతరాలు స్వీకరించి పరిపాలనకు అందుబాటులో వుండే విధంగా ముఖ్యమంత్రి జిల్లాలను పునర్విభజన చేస్తున్నారన్నారు, కలువాయి, రాపూరు సైదాపురం మండలాలు నెల్లూరు జిల్లాలోనే కొనసాగుతాయని స్పష్టం చేశారు, మండల ప్రజలు ఎటువంటి అపోహలు నమ్మవద్దన్నారు. మండల ప్రజలకు ముందస్తు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చల్లా రఘురామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు, జేఏసీ సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కంచర్ల కృతజ్ఞత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కిస్తీపురం గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసులు నెల్లూరు జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ నియోజకవర్గ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన సోమవారం జరిగిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో దానికి తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి కంచర్ల శ్రీనివాసులు ఎమ్మెల్యేను శాలువా పూలమాలతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడేప్రతి ఒక్కరికి పార్టీలో సంస్థ స్థానం లభిస్తుందని తెలిపారు పొందినవారు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తూ స్థానిక నేతలతో కార్యకర్తలతో మమేకమై పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి ఇతరనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీఎస్‌యూలో కెరీర్ గైడెన్స్ శిక్షణ ప్రారంభం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో మూడు రోజుల 'కెరీర్ గైడెన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ రెడీనెస్' శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, నైపుణ్యాలతో పాటు మానవీయ విలువలు అవసరమని సూచించారు. కీ నోట్ స్పీకర్ మౌనిక పులుకూరు, ప్రత్యేక అతిథి డాక్టర్ రంజిత్ పసుమర్తి విద్యార్థులకు ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించారు.

# డ్రగ్స్ వినియోగంపై అవగాహన




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో స్థానిక డిబిఎస్ ఇంజనీర్ కళాశాల ప్రాంగణంలో సోమవారం పోలీస్ ఉన్నత అధికారాల ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్. వెంకటశేషయ్య, తమ సిబ్బంది అయిన ఎస్ఐలు జానకిరామిరెడ్డి, కిషోర్ బాబు, లక్ష్మీనారాయణ ఇసుకపల్లి మెరైన్ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సిహెచ్. వెంకటశేషయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. కావలిలో సముద్ర తీర పరిరక్షణ, కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ చేయవలసిన విధులు వారి యొక్క బాధ్యతల గురించి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం డ్రగ్స్ వాడకం అనేది ప్రజల్లో దుష్ ఫలితాలను అందిస్తుందని యువత తమ జీవితాలు వలన పాడు చేసుకోకూడదని నేటి యువతే రేపటి పరిపాలకులు అవడానికి తమ మేధాశక్తిని చదువు పట్ల ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తల్లి దండ్రులు బిడ్డలను ఏ విధంగా పెంచి తమ కష్టాన్ని సైతం లెక్క చేయకుండా విద్యార్థులు చదివిస్తున్నారు. వారి ఆశలను నిరాశ చేయకుండా వారి జీవితాలను ఈ డ్రగ్స్‌కి అలవాటు పడి దుర్భర జీవితం గడపకుండా మంచి జీవితాన్ని జీవించి ఒక ఉన్నతమైన స్థానంలో ఉంచగలిగేది ఒక చదివే అని వారికి వివరించారు. భవిష్యత్తులో బ్రతికే అవకాశాలు కూడా పూర్తిగా సన్నగిల్లి పోవడానికి ఈ డ్రగ్స్ కారణమని దాని వలన నర హత్యలకు దారితీసి విద్యార్థులు నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంది ఎంతోమంది ప్రస్తుతం అలాంటి జీవితాన్ని జీవించి కటకటాల పాలైన వారు ఉన్నారని, వారికి వారి కుటుంబానికి జీవితాంతం ఒక మచ్చగా మిగిలి పోతుందని వారు తెలిపారు. అలాగే గంజాయి మద్యం డ్రగ్స్ తాత్కాలికంగా ఆనందాన్ని కలిగిస్తాయి కానీ జీవితాంతం అవి నష్టాన్ని చేకూరుస్తాయని, అలాగే డ్రగ్స్ లేదా మద్యం సేవించి సముద్రంలోకి వెళ్ళడం ప్రాణాంతకరమని బీచ్‌లో డ్రగ్స్ వాడటం వల్ల వచ్చే ప్రమాదాలు ఎలా సంభవిస్తాయని వివరించారు. వాటిని వాడడం అమ్మడం నేరం ఎన్‌డిపిఎస్ చట్ట ప్రకారం కఠిన శిక్షలు, జైలు జీవితం ఉంటుందని బీచ్ ప్రాంతాల్లో డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా ఉంటుందని ప్రతి ఒక్కరూ సముద్రం తీర ప్రాంతాలకు సరదా కోసం ఉల్లాసంగా వచ్చేవారు. అంతవరకు వచ్చి కుటుంబంతో హాయిగా గడపాలని అంతేకానీ డ్రగ్స్ తీసుకొని చెడు అలవా అలవాట్లకు బానిసలకు బానిసై నేరాలకు పాల్పడకుండా, వారి జీవితాలను క్రమ పద్ధతిలో ఉన్నత స్థితిలోకి ఉండాలని వారు కోరారు.బీచ్ ల వద్ద ఎరుపు రంగు జెండా లు లేదా హెచ్చరిక బోర్డులను అనుసరించి పరిధిలోపలనే ఉండాలని విద్యార్థులు మరి ఇతరులు ఇంట్లో పెద్దవాళ్ళకి లేదా కాలేజీ యాజమాన్యానికి తెలియకుండా కొత్త వ్యక్తులతో లేదా ఒంటరిగా బీచలకు వెళ్లవద్దని ఫోటోలు సెల్ఫీలు పిచ్చి వద్దు విలువైన వస్తువులు బంగారం, నగలు తీసుకురాకూడదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎస్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు ప్రిన్సిపాల్. విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలకమండలి కమిటీ మెంబర్‌గా ఎన్సీ పెంచలయ్య



### రూరల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన పెంచలయ్య

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నూతనంగా ధర్మకర్తల మండలి సభ్యులను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఎంపిక చేశారు అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ నుంచి బోర్డు మెంబర్గా ఎన్సి పెంచలయ్యను నియమించారు. సోమవారం శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ఎన్సీ పెంచలయ్య, బీజేపీ నేతలు కార్యకర్తలతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎన్సీ పెంచలయ్య మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం ధర్మకర్తల నూతన మండలిలో తనకు అవకాశం కల్పించినందుకు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ దేవస్థాన కమిటీలో భారతీయ జనతా పార్టీ నుంచి నాకు అవకాశం కల్పించిన మా పార్టీ జిల్లా అధ్యక్షులు సిపారెడ్డి వంశీధర్ రెడ్డికి పార్టీ పెద్దలకు కూటమి ప్రభుత్వానికి రూరల్ ఎమ్మెల్యేకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా దేవస్థానం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దలతో పాటు ధర్మకర్తల మండలి చైర్మన్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ మరణం విచారకరం : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నెల్లూరుకు చెందిన ప్రముఖ ఇస్లాం ప్రబోధకుడు, ముస్లిం ఆధ్యాత్మికవేత్త హజ్రత్ మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ ఖాసిమీ రషాది (రహిమహుల్లాహ్) మరణంపై మంత్రి నారాయణ విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ముస్లిం ఆధ్యాత్మిక సేవా రంగానికి తీరని లోటని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అయన ఒక ప్రముఖ ఇస్లామియా పండితుడని, ఇస్లామియా న్యాయ నిపుణుడు (ఫకీహ్) కూడాఅని తెలిపారు. 60 ఏళ్లకు పైగా ఇస్లామియా విద్య, ఖుర్‌ఆన్-హదీస్ బోధనతో గడిపిన ఆయన, స్థానిక జామియా నూరుల్ హుదా మదర్సాలో సేవలందించారన్నారు. 50 ఏళ్లుగా రాష్ట్ర తబ్లిక్-ఏ-జమాత్ అధ్యక్షుడిగా ఉన్న మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్, 2008 నుంచి రాష్ట్ర జమియత్-ఉలామాకు గౌరవ అధ్యక్షుడిగా కూడా వ్యవహరిస్తున్నారన్నారు. నెల్లూరులో 50 ఏళ్ల క్రితం మదర్సా జామియా నూరుల్ హుదా అరబిక్ కాలేజీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన ఆయన, అప్పటి నుంచి దాని వ్యవస్థాపక అధ్యాపకుడిగా కొనసాగుతున్నారని, జీవితమంతా ఇస్లాం మత ప్రబోధకుడిగా పని చేసిన మౌలానా ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సాహెబ్ నెల్లూరు జిల్లాలోనే తొలి ముఫ్తీగా గుర్తింపు పొందారన్నారు. ఆయన మరణం ఇస్లాం మతానికి, వేలాది మంది ఇస్లామిక్ విద్యార్థులకు తీరని లోటని మంత్రి నారాయణ సంతాపం తెలిపారు.

## ఉపాధి నూతన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆందోళన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి చట్టంలో చేసిన పలు నూతన మార్పులను వెంటనే వెనక్కి తీసుకో వాలని మండలంలోని లింగంనేనిపల్లి గ్రామంలో సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కూలీలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. పథకంలో నూతనంగా అమలు చేస్తున్న మార్పులతో భవిష్యత్తులో కూలీలకు పని దొరికే పరిస్థితి లేదన్నారు. నూతన సవరణలతో కేంద్ర ప్రభుత్వం 60, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం నిధులతో పథకం పనులు సాగే పరిస్థితి లేదన్నారు. వెంటనే పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరులోని భాస్కర్ ఆర్థోపెటిక్ హాస్పిటల్ నందు డాక్టర్ భాస్కర్ కొణతం, జిల్లా పీఎంపీ గౌరవ అధ్యక్షులు అనుముల జయ ప్రకాష్, జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ ఆధ్వర్యంలో నేటి దినపత్రిక సూర్య 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను అధికారులకు తెలియజేస్తూ, సమస్య పరిష్కారం కోసం ఎల్లప్పుడూ శ్రమిస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ రిపోర్టర్ అంబటి సురేష్, పీఎంపీ సభ్యులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, ఎన్.ప్రసాద్, పివి రమణయ్య, యు.శేఖర్, పిఆర్ఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో వైఎంసిఏ గ్రౌండ్ నుండి అయ్యప్ప గుడి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రూరల్ ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సిఐటియు రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సుధాకర్, కే.పెంచల నరసయ్య మాట్లాడుతూ.. కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా పార్లమెంటులో చట్టం చేయడం జరిగింది. ఇది కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేయడమే. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. జనవరి 4, 2026న విశాఖపట్నంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ జరుగుతుంది. ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్, శివాజీ, ఖలీల్, మాల కొండయ్య, ఖాజావలి, కోటేశ్వరరావు, సురేష్, దేశమూర్తి, సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, గిరి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏపీటీఎఫ్ ద్వారా ఏర్పాటు చేయబడిన నూతన సంవత్సర క్యాలెండర్ను సోమవారం ఆవిష్కరించారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ 1, 2 రమేష్ అధికారం మధుసూదన్‌రెడ్డి యూనియన్ అధ్యక్షులు జడ్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. మా యూనియన్ ఎప్పుడూ కూడా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతుందని అలాగే ఈ నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు రాకుండా ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సభ్యులు కార్యాలయ సిబ్బంది మౌనిక శ్రీహరి తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ గారు పరిష్కారం చూపండి

## గోడు వెళ్లబుచ్చుకున్న ఓబులాయపల్లి దళితులు

**రాపూరు, మేజర్‌న్యూస్ :** రాపూరు మండలంలోని అకిలవలస గ్రామ పంచాయితీ పరిధిలోని ఓబులాయిపల్లి దళితులు సోమవారం నెల్లూరులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లాను కలిసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. కండలేరు జలాశయం ముంపు గ్రామాల్లో ఏర్పాటులో భాగంగా నిర్మించిన ఓబులాయిపల్లి పునరవాస కేంద్రంలోని ప్రజలు నేడు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పండలేరు జలాశయంలో 60 టీఎంసీలు పైబడి నీటిని అధికారులు నిలువ చేసిన నేపథ్యంలో కేవలం 10కిలోమీటర్ల దూరంలో ఉండే తమ దళితవాడ తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటుందని ఈ సందర్భంగా ఓబులాయపల్లి దళితవాడలో చెందిన పలువురు జిల్లా కలెక్టర్ ను కలిసి తమ గోడును వెల్లబుచుకున్నారు. నీటి నిలువ పరిమాణం రోజురోజుకు పెరుగుతుండడంతో జలాశయంకు అతి చెరువులో ఉన్న తమ దళితవాడలో విషపు పురుగులు, పాములు, తేళ్ళు అత్యధికంగా రావడం జరుగుతుందని దీంతో ఎప్పుడు ఎక్కడ ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందని తీవ్ర భయాందోళన కలుగుతుందని గ్రామస్తులు కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. అదేవిధంగా రాత్రి వేళలో తెల్లటి పురుగులు గుంపులు గుంపులుగా వచ్చి తాము భోజనం చేసిన సమయంలో గిన్నెలలో పడుతున్నాయని దీంతో అర్థంకాని, నయంకానీ, వ్యాధులు వస్తూ ఇబ్బందులు పాలు అవుతున్నామని తక్షణమే జిల్లా కలెక్టర్ తమ విన్నపాన్ని స్పందించి పరిష్కారమార్గం చూపాలని ఈ సందర్భంగా ఓబులాయపల్లి దళితలు కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. తమ సమస్యను పరిష్కరించకపోతే తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తుందని ఈ సందర్భంగా ఓబులాయపల్లి దళితులు జిల్లా కలెక్టర్ కు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వినతిపత్రం అందించారు.

# వీఎస్‌యూలో ఇంట్రామ్యూరల్ టోర్నమెంట్ ప్రారంభం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (విఎస్‌యు) ప్రాంగణంలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్, నెల్లూరు ఇంట్రామ్యూరల్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుతాయని తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి కరణం మల్లేశ్వరి జీవితం విద్యార్థులకు స్ఫూర్తి దాయకమని వీసీ పేర్కొన్నారు. క్రీడా ప్రతిభ ఆమెను వైస్ ఛాన్సలర్ స్థాయికి చేర్చిందని, క్రీడలు జీవితాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లగలవనేందుకు ఆమె ఒక గొప్ప ఉదాహరణని అన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో వివిధ విభాగాల విద్యార్థులు క్రమశిక్షణతో నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ఇంట్రామ్యూరల్ పోటీల్లో యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల విద్యార్థులు జట్లుగా విడిపోయి క్రికెట్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ విభాగాల్లో పోటీపడనున్నారు. యూని వర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి డాక్టర్ సి.హెచ్. వెంకట్రాయిలు మాట్లా డుతూ.. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇంట్రామ్యూరల్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయంలో అవసరమైన క్రీడా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# టీడీపీ రైతులకు అండగా ఉంటుంది : ఎడమ ప్రవీణ్




**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడమ ప్రవీణ్ తెలిపారు. సోమవారం బాలాయపల్లి పంచాయతీలో జరిగిన రైతు రిసర్వే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎడమ ప్రవీణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర రైతుల పక్షపాతిగా ఎప్పుడు వ్యవహరిస్తుంటారని తెలిపారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఎక్కడ భూ సమస్యలు తలెత్తకుండా రీ సర్వే చేయించి వారి పక్షాన రాష్ట్ర ప్రభుత్వం ఉంది అనే విధంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన లోపా లను సరిదిద్దుతున్నారని తెలిపారు. గత పాలకులు ఇష్టం వచ్చినట్లుగా భూములను సర్వే చేయించారని, భూముల సరిహద్దురాళ్లకు సైతం వారి బొమ్మలు వేయించుకున్నారని తెలిపారు. వందల నాటి రైతు సరిహద్దులను ఇష్టం వచ్చినట్లుగా మార్చివేశారని తెలిపారు. ఎంత కాలం నుంచో పెండింగ్ ఉన్న వంశపారంపర్య భూములకు, చుక్కల భూములకు, సైతం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పరిష్కారం చూపించారని తెలిపారు. మండలంలో రైతులకు ఏ చిన్న సమస్య వచ్చినా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెంటనే స్పందిస్తున్నారని, రైతు రాజుగా ఉంటేనే ఆ గ్రామాలు బలంగా ఉంటాయని, రాష్ట్రము సుభిక్షంగా ఉంటుందని గట్టి నమ్మకంతో కాకర సురేష్ పని చేస్తున్నారని తెలిపారు. సీతారాంపురం మండలానికి సోమశిల జలాలు, వెలుగొండ జలాలు, తీసుకువచ్చే విధంగా ఎమ్మెల్యే మండల నాయకులు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సకాలంలో రైతులకు ఎరువులు, పంట రుణాలు, అన్ని అందే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## 4వ విడత భూ సర్వేను
# సద్వినియోగం చేసుకోండి : డీటీ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోని సైదాపురం పంచాయతీ, పోక్కందల గ్రామపంచాయతీ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 4వ విడత భూ రీ సర్వేలో భాగంగా, సైదాపురం మండల డిప్యూటీ తహసిల్దార్ ఆశాజ్యోతి మాట్లాడుతూ.. భూమికి సంబంధించిన ఆడంగల్,1బి నమూనా ఆధారంగా మీ పొలంను మండల సర్వేయర్ సర్వే చేసి, ప్రతి రైతుకు డిజిటల్ కోడ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సర్వేలో ఆ పొలంకి సంబంధించిన హద్దులు తారుమారైన, సర్వే రాళ్లు తొలగించిన, ఇకమీదట అలాంటి సమస్యలు తలెత్తుకుండా డిజిటల్ కోడ్ ద్వారా భూ సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి శారద, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైద్య వృత్తికే వన్నెతెచ్చిన వైద్యురాలు ఇందిరమ్మ



**కావలి, మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రతి పేద కుటుంబంలో ఉన్న ప్రజల ఆదర అభిమానాలు పొందిన వ్యక్తి డాక్టర్ చిన్నారెడ్డి ఇందిరమ్మని ఎం.మాలకొండరెడ్డి, ప్రజా వైద్యులు డాక్టర్ అంకిరెడ్డి తెలిపారు. డా. ఇందిరమ్మ అకాల మరణం పేద ప్రజలకు తీరని లోటని సోమవారం ముసునూరులోని వారి నివాసంలో మృతి చెందిన డాక్టర్ ఇందిరమ్మ పార్థివ దేహాన్ని దర్శించి వారికి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కర్నూల్ మెడికల్ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించి ప్రభుత్వ వైద్యురాలుగా వివిధ ప్రాంతాల్లో పనిచేసి పేద ప్రజల పొందారని తెలిపారు. ఆమె రిటైర్ అయిన తదుపరి కూడా పేదలకు వైద్య సేవలు అందిస్తూ 82 ఏళ్ళ వయసులో అకాల మరణం చెందడం బాధాకరమని, ఆమె జీవితాంతం కావలి పరిసర ప్రాంతాల్లో వందలాది ఉచిత వైద్య శిబిరాల్లో పాల్గొని పేద ప్రజలకు వైద్య సేవలు అందించి పేద ప్రజల ఆదరభిమానాలు పొందారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఠాగూర్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో అమీర్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన పదవ ఆల్ ఇండియా చిల్డ్రన్స్ ఆర్ట్స్ కాంపిటీషన్ (2025) నందు మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులు చిత్రలేఖనంలో ప్రతిభ కనపరచి గోల్డ్ మెడల్ సాధించారు. ఠాగూర్ హై స్కూల్‌కు చెందిన ఆరు మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరులోని టౌన్ హాల్ నందు జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులు ఎస్.విజయ్, వి.సాయి మహిత్, పి.గాయత్రి, సిహెచ్ వైష్ణవి, ఎస్‌డి జోయా ఫిర్దోజ్, జీవీ కిన్విత, విద్యార్థులు గోల్డ్ మెడల్ , సర్టిఫికేట్ అందుకోవడం జరిగింది ఈ విజయాన్ని సాధించిన ఠాగూర్ స్కూల్ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సిహెచ్ వి.రమణారెడ్డి, కే.దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కెపి ప్రసాద్, ఎస్‌కే ఖాదర్‌బాషా, ఏ.సుమతిలను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు.

# ఎఫ్ఎల్ఎన్ సామాగ్రి పంపిణీ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో మండలంలోని ప్రధానో పాధ్యాయులకు సోమవారం ఎంఈవో-2 శ్రీనివాసులు ఎఫ్ఎల్ఎన్ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళికలో భాగంగా యాక్షన్ ప్లాన్, బుక్లెట్స్, గణిత నెంబర్, గేమ్ బుక్లెట్స్, చార్టులు, ఫ్లాష్ కార్డ్స్, గణిత విషయ బ్యానర్స్ అందజేశారు. ఈ సామాగ్రిని ఉపయోగించుకుని విద్యార్థుల సామ ర్థ్యాలను, నైపుణ్యాలను మెరుగుర్చుకునేలా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొండాయపాళెంలో రెవెన్యూ గ్రామసభ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కొండాయపాళెం పంచాయతీ గానుగపెంటపల్లి సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసీల్దారు రామ్మోహన్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున పంచాయతీలోని ప్రజలు తమ సమస్యలను ఆర్జీల రూపంలో అందజేసి పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

# వీఎస్‌యూలో 'ఎడిటింగ్ నైపుణ్యాల'పై ప్రత్యేక వర్క్‌షాప్



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో, పీఎం-ఉషా సౌజన్యంతో నిర్వహిస్తున్న 12 రోజుల క్రియేటివ్ రైటింగ్ అండ్ ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్ కోర్సు సోమవారంతో 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రచనలను మెరుగుపరిచే విధానాలపై ఎడిటింగ్, రిఫైనింగ్ అంశంతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ కాలేజ్ ఆంగ్ల శాఖ గెస్ట్ ఫ్యాకల్టీ టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్నారు. ఉదయం జరిగిన సెషన్‌లో వి.భాగ్యజ్యోత్స్న ది ఎడిటింగ్ ప్రాసెస్ అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. డెవలప్‌మెంటల్ ఎడిటింగ్, కాపీ ఎడిటింగ్, ప్రూఫ్ రీడింగ్ మధ్య ఉన్న తేడాలను ఉదాహరణలతో వివరించారు. రచనల్లో ఏకరూపత పాటించేందుకు ఏపీఏ, ఎమ్మెల్యే, చికాగో వంటి అంతర్జాతీయ స్టైల్ గైడ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం జరిగిన పియర్ ఎడిటింగ్ వర్క్‌షాప్లో పాల్గొన్న విద్యార్థులు తమ రచనలను పరస్పరం మార్చుకుని పరిశీలించి లోపాలను సరిదిద్దు కున్నారు. ఎడిటింగ్ సమయంలో సాధారణంగా జరిగే తప్పులపై చర్చించారు. ఈ కార్యక్రమాన్ని కోర్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ, పీఎం-ఉషా కోఆర్డినేటర్ డా. బీఎస్ఎస్ భగవాన్, కో-కోఆర్డినేటర్ డా. ఆర్.ప్రభాకర్ పర్యవేక్షించారు. ఈ వర్క్‌షాప్‌లో ఆంగ్ల శాఖ అధ్యాపకులు డా. బి.శామ్యూల్ మార్క్, పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# కర్ణాటక ప్రాజెక్టుల వల్ల ఎక్కువగా నష్టపోతున్న తెలంగాణ



## తెలంగాణ నేతల దోపిడీని అడ్డుకోవాలని బీజేపీ నేత వినతి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తెలంగాణ ఆంధ్ర ప్రభుత్వాలు కర్ణాటక జల దోపిడీని అడ్డుకోవాలని తెలుగంగ యన్‌టిపీ శేషనాగుకు బిజెపి నేత మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. కర్ణాటక భద్రనది డ్యాంనుండి 30 టీఎంసీలు నీటి తరలింపు పనులు పూర్తి చేసింది. ఐదు లక్షల ఎకరాలకు అదనంగా నిరంత ఇచ్చే ప్రయత్నాలు జరిగాయి. ఆల్మట్టి ఎత్తు పెంపు వలన డ్యామ్‌లో 130 టీఎంసీలు అదనంగా నిలువ చేసుకుంటరు. ఆల్మట్టి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అదనంగా 13లక్షల ఎకరాలకు నీరు తరలించుకునేందుకు భూ సేకరణ పూర్తి చేయవచ్చింది. ఆల్మట్టి భద్ర డ్యాముల నుండి నీరు తరలిపోతే శ్రీశైలం నాగార్జునసాగర్‌కు నీటి లభ్యత తగ్గిపోతుంది. శ్రీశైలం డ్యాం నీటి లభ్యత తగ్గడం వలన మొదటి తెలంగాణ తర్వాత రాయలసీమ ప్రాంతాలు ప్రమాదంలో పడతాయి. వాస్తవ పరిస్థితుల మీద తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీ కానీ ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ గాని కర్ణాటక చర్యలపై స్పందించడం లేదు. కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు కర్ణాటక అక్రమ అక్రమాలపై ఉద్యమాలు చేయ కుండా ఆంధ్ర ప్రాజెక్టులపై విద్వేషాలు తో విష ప్రచారం చేస్తున్నారు. ఆంధ్ర తెలంగాణల తెలుగు ప్రజలు ఒక్కటై కర్ణాటక జల దోపిడీని అడ్డుకోవాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. కార్య క్రమంలో నరాల సుబ్బారెడ్డి. రఘురామయ్య. నారాయణ. సుజనా తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి సైనికులం... ఎవరికి భయపడం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పోలీసు కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని కాకాణి సైనికులు ఎవరికి భయపడరని వైసీపీ నాయకుడు షేక్ అంజాద్ భాష పేర్కొన్నారు. పొదలకూరులో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వైసిపి నాయకులు గంగవరపు వేణుగోపాల్‌రెడ్డి, షేక్ అంజాద్ బాషా, ఆనంద్‌రెడ్డి, బాలకొండా రెడ్డిలు మాట్లాడారు. తన ఊర్లో దిక్కులేని నాయకుడొకరు మండల పెత్తనం వెలగ పెడుతూ తమ నాయకుడిపై కావు కావు మంటూ కేకలు వేస్తున్నాడని మరోసారి తమ నాయకుని వ్యంగ్యాస్త్రాలతో మాట్లాడితే పొదలకూరులో అడుగు పెట్టలేడని హెచ్చరించారు. ఇరిగేషన్ పనుల్లోనూ, లేఔట్ యజమానుల దగ్గర సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డబ్బులు తీసుకోలేదని గుండెల పై చేయి వేసుకొని ప్రమాణం చేయగలడా అంటూ ప్రశ్నించారు. కనుపూరు కెనాల్ లో బినామీ కాంట్రాక్టర్లు పెట్టుకొని సోమిరెడ్డి దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైసీపీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ కోణం బ్రహ్మయ్య, కేతు రామిరెడ్డి, ఏనుగు శశిధర్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు ఉయ్యాల ప్రతాప్ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు బొర్రా సంతోష్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావాలి పట్టణంలో అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీ పాఠశాలలో 1973 74వ సంవత్సరం పదో తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయంగా కలవడం జరిగింది పూరపు విద్యార్థిని విద్యార్థులైన ఏటి తిమోతి, దంతం సునీల్, కె.ఎస్తేరు కే.నళిని వారి ఆధ్వర్యంలో ఈ కలయకును నిర్వహించారు. ఈ కలయిక కావలి సాయిబాబా గుడి దగ్గర ఉన్న కలయిక కళ్యాణ మండపంలో సోమవారం సంతోషంతో, ఉల్లాసంతో సందడి చేయడం జరిగింది. 502 సంవత్సరాల సుదీర్ఘం కాలం తర్వాత ఆత్మీయంగా వారు కలవడంపై కొంతమంది విద్యార్థినీ, విద్యార్థులు గుర్తుపట్టలేని పరిస్థితిలో ఉండడం తర్వాత పాత జ్ఞాపకాలు నెమరు వేసుకోవడం జరిగింది. అనంతరం కొద్దిసేపు ఒకరినొకరు విద్యార్థి దశలో జరిగిన కొన్ని సంభాషణల గురించి వివరించుకున్నారు. అనంతరం ప్రస్తుతం ఒక్కొక్కరు ఒక్కక ప్రదేశంలో ఉండడం ఈ రీతిగా కలవడం వారికి ఎంతో ఆనందాన్ని సంతోషాన్ని కలిగించింది. అనంతరం తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆత్మీయ విందు భోజనాన్ని నిర్వహించుకున్నారు. వచ్చిన అతిథులు ఉపాధ్యాయులు సంతోషంగా ఆనందంగా గడపడం జరిగింది.

# ఎమ్మెల్యే కావ్యని కలిసిన ఏగూరి చంద్రశేఖర్




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నిమ్మి నియమితులైన ఏగూరి చంద్రశేఖర్ సోమవారం కావలి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా సంతోషంతో కలిశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి పదవి బాధ్యతలు అప్ప చెప్పినందుకు ఎమ్మెల్యేకు ఏగూరి చంద్రశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకం ఉంచి నాకు ఈ పదవి బాధ్యతలు అప్పచెప్పిన ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అలాగే పార్టీని బలోపేతం చేసేందుకు కూడా కృషి చేస్తానని పార్టీ ఉన్నత నాయకుల ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తానని, ఎక్కడ కూడా పార్టీకి కాని, ఎమ్మెల్యే కానీ అపకీర్తి లేకుండా నీతి, నిజాయితీ నిబద్ధతతో పని చేస్తానని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీలో కష్టపడిన ప్రతి వ్యక్తికి గుర్తింపు ఉంటుందని ఇందుకు ఉదాహరణ నేనే అని తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం ఎగూరి చంద్రశేఖర్ బ్రదర్స్ స్వీట్ తినిపించి శాలువాతో ఎమ్మెల్యే కావ్యాన్ని ఘనంగా సత్కరించారు.

# న్యాయశాఖ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను జిల్లా జడ్జి జి.శ్రీనివాస్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. ప్రొహిబిషన్ పూర్తయిన న్యాయశాఖ ఉద్యోగులకు జనవరిలో పదోన్నతులు కల్పిస్తామని ఆయన అన్నారు. పదోన్నతుల షెడ్యూల్ పూర్తయిన తర్వాత హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం నూతన ఉద్యోగ నియామకాలు చేపడతామని న్యాయమూర్తి పేర్కొన్నారు. న్యాయశాఖ ఉద్యోగులందరూ కష్టపడి పని చేయాలని, నూతన సంవత్సరంలో న్యాయశాఖ ఉద్యోగులందరికీ శుభం జరగాలని జిల్లా జడ్జి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పరిపాలన అధికారి నాగరాణి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘ కార్యదర్శి పివి నారాయణరెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, అధ్యక్షులు సిహెచ్ పోలయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు శివప్రసాద్ బాబు దినేష్ బాబు, జాయింట్ సెక్రెటరీ సురేంద్రబాబు యాదవ్, అయిత మల్లికార్జున రావు ఎల్ దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కార్యకర్తలకు ఎమ్మెల్యేచే ప్రశంసా పత్రాలు



**వింజమూరు, మేజర్ న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్తల ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టినప్పుడు నుండి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగిస్తుందని పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి ప్రచారం కల్పించాల్సిన బాధ్యత నాయకులు పైనే ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా నాయకుల కృషి చేయాలి అన్నారు. గ్రామాల అభివృద్ధికి కావలసిన నివేదికలను అందించాలన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు ఉత్తమ కార్యకర్తలు పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 56 అర్జీలు

**నెల్లూరు కార్పొరేషన్, మేనేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కమిషనర్ వైఓ నందన్‌లు పాల్గొని అర్జీ దారుల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికై ప్రజా సమస్యల పరిష్కార వేదికను సందర్శించాలని సూచించారు. పరిష్కారమయ్యే సమస్యలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసేందుకు నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు అందరూ కృషి చేస్తారని వివరించారు. నిర్దేశించిన గడువులోపు అన్ని సమస్యలకు పరిష్కారాలను అందించాలని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగం అధికారులకు మేయర్ సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులందరూ టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2025-26 రెండవ అర్థ సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్నులను ఈనెల 31వ తేదీ లోపల చెల్లించిన వారికి ఎలాంటి అపరాధ రుసుము ఉండబోదని, వచ్చే నెల నుంచి చెల్లించేవారికి తప్పనిసరిగా అపరాధ రుసుము విధిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిసెంబర్ 31వ తేదీ లోపల పన్నులను చెల్లించాలని కమిషనర్ సూచించారు. అనధికార లేఔట్ల లోని ప్లాట్ల యజమానులు, పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టిన భవన యజమానులు ఎల్‌ఆర్‌ఎస్, బీపీఎస్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, పథకాల ఆవశ్యకతపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. డ్రైన్ కాలువలు, రోడ్లపై బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు



వేయకుండా ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే అందించాలని కమిషనర్ సూచించారు. వీధి శునకాల నియంత్రణలో భాగంగా ప్రతిరోజు స్పెషల్ డ్రైవ్ ద్వారా అన్ని డివిజన్లలో శునకాలను పట్టి పాత మున్సిపల్ కార్యాలయంలోని ఏబీసీ సెంటర్ ద్వారా శస్త్ర చికిత్సలు చేయిస్తున్నామని తెలిపారు. పోస్టర్ ఫ్రీ సిటీగా నెల్లూరును తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని, డివైడర్ల మధ్యలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడాన్ని పూర్తిగా నిషేధించామని కమిషనర్ స్పష్టం చేశారు.లి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 3, టిడ్కో హౌసింగ్ 26, టౌన్ ప్లానింగ్ 10, రెవెన్యూ 3, ఇంజనీరింగ్ 7, పబ్లిక్ హెల్త్ 3, ఆప్కాస్ 3, పెన్షన్ 1, మొత్తం 56 వినతులను కమిషనర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, పట్టణ ప్రణాళికా విభాగం ఇన్‌చార్జ్ సిటీ ప్లానర్ రఘు నాథ రావు, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వైభవంతో పాలక మండలి ప్రమాణస్వీకారం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భక్తుల ఆరాధ్య దైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన లినూతన పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. అమ్మ వారి ఆశీస్సులు ఉంటేనే ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా, మెంబర్లుగా అవకాశం వస్తుంది సాధారణ భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా పనిచేయండి. అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున్ యాదవ్ మాట్లాడుతూ.. ఈ పవిత్ర సందర్భంగా దేవ స్థానం అభివృద్ధి కోసం సేవా దృక్పథంతో పనిచేస్తూ వస్తున్న లిబిరదోలు చంటిని దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమించడం ఎంతో ఆనంద కరమైన విషయం. భక్తులకు ఉత్తమ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తారని ఆశిస్తూ, ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇన్‌చార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, మాజీ మేయర్ నంది మండలం భాను శ్రీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జనసేన పార్టీ నాయకులు, గునుకుల కిషోర్, సుందరరామి రెడ్డి, శేఖర్ రెడ్డి, రవికుమార్, మార్కెట్ సురేష్(ఏఎంపీ) డైరెక్టర్, మహేష్ శర్మ, హరి రెడ్డి, కాకు మురళి రెడ్డి, గుర్రం కిషోర్, పేనేటి శ్రీకాంత్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, వీర మహిళలు కృష్ణవేణి, రేణుక, నందిని, వాణి, కామాక్షి, ప్రమీల, ఆఫీసు ఇన్‌ఛార్జ్ జమీర్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

### జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో..

# నేతాజీ వికాస్ విద్యార్థుల పథకాల పంట

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చదువులోనే కాదు, క్రీడల్లోనూ తాము సాటి లేని వారిమని స్థానిక నేతాజీ వికాస్ విద్యాసంస్థల విద్యార్థులు నిరూపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ (అపస్మా) నిర్వహించిన ప్రతిష్టాత్మక మనోహర్ రెడ్డి స్పోర్ట్స్ మీట్ జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో నేతాజీ వికాస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పథకాలను కైవసం చేసుకున్నారు. ఎం.సాద్విక లాంగ్ జంప్‌లో ప్రథమస్థానం 200మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటింది. వి.నిత్యశ్రీ 100 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం 200 మీటర్ల పరుగు పందెంలో మూడో స్థానంతో మెరిసింది. ఎస్.కె అంజాద్ అలీ 400 మీటర్ల పరుగు పందెం, 100 మీటర్ల పరుగు పందెం రెండిట్లోనూ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నాడు. క్రీడల్లో విజాతలైన విద్యార్థులను సోమవారం శ్రీ నేతాజీ వికాస్ విద్యా



సంస్థల అధినేత కె.వి రత్నం ప్రధానోపాధ్యాయులు గురుస్వామి వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్యార్థుల మానసిక వికాసానికి శారీరికృత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కేవలం విద్యార్థులను పాఠ్యపుస్తకాలికే పరిమితం చేయకుండా విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు తమ పాఠశాల నిరంతరం విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల వద్దకు వచ్చి అర్జీలు తీసుకున్న కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేనేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నగరానికి చెందిన నలుగురు దివ్యాంగులు దేవరకొండ గోపి, గోళ్ళ హేమలత, మొండి రాములమ్మ, బెల్లంకొండ మమతలు మూడు చక్రాల బండిలో హాజరయ్యారు. కార్యాలయంలోనికి వెళ్లేందుకు దివ్యాంగులు ఇబ్బంది పడటాన్ని గుర్తించిన కమిషనర్ స్వయంగా ప్రాంగణంలోని వారి వద్దకు వచ్చి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలైన తమకు ఎలాంటి శాశ్వత నివాసం లేదని, అల్లిపురం టిడ్కో గృహాలలో గ్రౌండ్ ఫ్లోర్లో గృహాలను మంజూరు చేయాలని కమిషనర్ ను విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కమిషనర్ త్వరలో తప్పనిసరిగా గృహాలను మంజూరు చేయిస్తామని వారికి తెలిపారు. వారికి సంబంధించిన ఆధార్ ఇతర ధ్రువీకరణ పత్రాలను సేకరించమని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

### హోటల్ యజమానులు

## నిబంధనలు పాటించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేనేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక కరెంట్ ఆఫీస్ కూడలిలోని ఓంసాయి హాట్ ఫుడ్స్ సెంటర్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హోటల్ ట్రేడ్ లైసెన్సును కమిషనర్ పరిశీలించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు హోటల్ డ్రైన్ కాలువ స్థానికంగా పారిశుధ్య సమస్యలను కలిగిస్తుందన్న అంశంపై హోటల్ లోని అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శానిటేషన్ విభాగం నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని హోటల్ నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### దుమ్ముతో రోగాలు..

## రోడ్డు శుభ్రం చేయించండి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** దుమ్ముతో రోగాలు వస్తున్నాయని ముత్తుకూరు ప్రధాన రోడ్డు మార్గాన్ని శుభ్రం చేయించాలని ముత్తుకూరు గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో ఎంపీడీవో నాగమణికి వినతిపత్రం అందజేసి విషయాన్ని తెలియజేశారు. గతంలో అధాని కృష్ణపట్నం పోర్టు ఈ రోడ్డు మార్గాన్ని శుభ్రం చేస్తుండగా అర్జీలో పేర్కొన్నారు. మరల పోర్టు యాజమాన్యంతో మాట్లాడి రోడ్డు మార్గాన్ని శుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.